క్లుప్తంగా

కుమారిలో 'బలగం' ప్రదర్శన



సినిమాను తిలకిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామంలో బుధవారం మిత్రబృందం ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. దీంతో గ్రామస్తులు ఒకేచోట చేరి సినిమాను తిలకించారు. కుటుంబ బంధాల గురించి సినిమా తీయడంతో కుటుంబ సమేతంగా చూశారు. కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు సతీశ్, ప్రశాంత్, ప్రేమ్‌సాగర్, భూమేష్, సందీప్, హరికాంత్, అక్షయ్, సత్యనారాయణ, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని సొనాలలో ఎంపీపీ తుల శ్రీనివాస్ గ్రామస్తులకు బలగం సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు. కుటుంబ ఆప్యాయతలు, ప్రేమలు, అన్నదమ్ముల మధ్య సన్నివేశాలు గ్రామస్తుల్లో ప్రేమానురాగాలను రేకెత్తించాయి. సినిమా అనంతరం అన్నదానం చేశారు. సినిమా చూసిన వారు కన్నీటి పర్యంతమయ్యారు.

'ధర్మాన్ని కించపరిస్తే సహించం'

బోథ్: ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదని వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఎనిమిది మంది ధర్మాన్ని కించపరిచేలా ఉన్న పుస్తకాలను విక్రయిస్తున్నట్లు తెలుసుకుని వారిని పట్టుకున్నారు. ఈ పుస్తకాలను ఇక్కడ విక్రయిస్తే ఊరుకోబోమన్నారు. దీంతో వారు బోథ్ నుంచి వెనుదిరిగారు.

నిధులు మంజూరు

జైనథ్: మండల కేంద్రంలో నిర్మించనున్న మినీ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రూ. 3.58 కోట్లతో నిర్మించనున్న మినీ స్టేడియం అందుబాటులోకి వస్తే గ్రామీణ క్రీడాకారులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు.

పల్లె పల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

ఇచ్చోడ: పల్లె పల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజుయాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ సాయి మందిరంలో పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 6 నుంచి 15 రోజుల పాటుగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అడేమానాజీ, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకటి దశరథ్, మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, ఓబీసీ మండల అధ్యక్షుడు జాదవ్ రాము పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సభ్యులు

ఆదిలాబాద్‌అర్బన్: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గాన్ని బుధవారం స్థానిక తనీషా గార్డెన్‌లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తిరుమల్, నాందేవ్, చంద్రపకాష్, అధ్యక్షుడిగా రంగు రమేశ్‌చందర్, ప్రధాన కార్యదర్శులుగా సిద్దవేణి అంజన్, నారాయణ, పి.సంతోష్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, జగదీష్, నర్సాగౌడ్, గజానన్, శ్రీనివాస్, విఠల్, సంజీవ్, కోశాధికారులుగా లక్ష్మీనారాయణ, సంజీవ్, అధికార ప్రతినిధిగా అశోక్, తదితరులను ఎన్నుకున్నారు.

టీకాలు వేయించాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

బోథ్: వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని ఇమ్యూనైజింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ధన్నూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి రక్త నమూనాను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నవీన్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

జిల్లా వ్యాప్తంగా జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి, విగ్రహానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పలు మండలాల్లో బైక్ ర్యాలీలు చేపట్టారు.

- సాక్షి, నెట్‌వర్క్

ఆదిలాబాద్‌రూరల్: పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు





ఆదిలాబాద్‌రూరల్: పూలమాల వేస్తున్న ఉద్యోగులు



ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న తుడుందెబ్బ నాయకులు



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



తలమడుగు: జయంతిలో పాల్గొన్న బ్లూభీమ్ యువజన నాయకులు



ఉట్నూర్‌రూరల్: పూలమాల వేస్తున్న నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: బీసీ సంఘం ఆధ్వర్యంలో..



ఉట్నూర్‌రూరల్: నివాలర్పిస్తున్న నాయకులు



ఆదిలాబాద్: ఆర్టీసీ బస్టాండ్‌లో..



పాల్గొన్న టీడీపీ నాయకులు



ఉట్నూర్: ఐటీడీఏ కార్యాలయంలో..



బోథ్: నివాళులర్పిస్తున్న నాయకులు



బోథ్: సొనాలలో..

నేడు బస్‌పాస్ మేళా

ఆదిలాబాద్: దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ 50% రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందజేస్తుందని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగుల బస్సుపాస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఒరిజినల్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్టిఫికెట్లు పంపిణీ

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, మార్కగూడ అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం వెల్ బేబీషో నిర్వహించారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యంగా ఉన్న చిన్నారులకు ఐసీడీఎస్ తరఫున జారీ చేసిన సర్టిఫికెట్లు సర్పంచ్ కేమ కల్యాణి చేతులమీదుగా పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, సిబ్బంది సునంద, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దొరికిన డబ్బులు అందజేత

నార్నూర్: మండలంలోని మల్లెంగి గ్రామానికి చెందిన దారావత్ పోమినిబాయి బుధవారం గాంధీ చౌక్ వద్ద డబ్బులు పొగొట్టుకుంది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు కిరణ్‌కుమార్ గమనించి ఆమెకు అందజేశారు.

తాగునీటి ఫ్రిడ్జ్ ప్రారంభం

ఉట్నూర్‌రూరల్: ప్రయాణికుల దహార్తి తీర్చేందుకు ఉట్నూర్ బస్టాండ్‌లో తాగునీటి ఫ్రిడ్జ్‌ను బుధవారం ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జి జనార్దన్, సిబ్బంది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తులకు ముస్లిం నేత భిక్ష



స్వాములకు అన్నదానం చేస్తున్న ఎస్‌కె. రవూఫ్

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో బుధవారం హనుమాన్ స్వాములకు గ్రామానికి చెందిన ముస్లిం వ్యక్తి, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కె. రవూఫ్ భిక్షలో భాగంగా అన్నదానం చేశారు. రామాలయంలో 40 మంది హనుమాన్ స్వాములకు వంటలు చేయించారు. ఇందులో భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, సర్పంచ్ లస్మన్న, తదితరులు పాల్గొన్నారు.

'బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'



తాంసి: పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు



సిరికొండలో..

ఎదులాపురం: పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పూసం సచిన్, ఆత్రం తనుష్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉట్నూర్‌లో జవాబు పత్రాల మిస్సింగ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు.

జైనథ్: పదో తరగతి హిందీ పేపర్ లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్ పాత్ర ఉందని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఇందులో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, నాయకులు గణేష్ యాదవ్, జగదీష్ రెడ్డి, దుమాల దేవన్న, లస్మన్న, సంజీవ్ పాల్గొన్నారు.

సిరికొండ: పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హస్తం ఉందని, అతడిపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోర్భండ్ బాలాజీ డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు బత్తుల అశోక్, బియ్యాల మల్లేష్, గంగాధర్, రవి, దత్తు, మొబిన్, జావుల్ పాల్గొన్నారు.

తాంసి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని మండల బీఆర్‌ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. పదో తరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీలో ఆయన పాత్ర ఉందన్నారు. ఇందులో కన్వీనర్ అరుణ్, కృష్ణ, పరమేష్, గంగారం, రజనీకాంత్ రెడ్డి, నరోత్తం, నరేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం

- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు

బోథ్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణచి వేస్తోందని ఆరోపించారు. పేపర్ లీకేజీలతో బండి సంజయ్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు.

బోథ్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. గొర్ల రాజు యాదవ్, తూము సూర్యం, ముత్యం, శ్రీకాంత్, సోలంకి సాయి, వెండి సోమేశ్వర్, సాయి భరత్, సాయి రోహిత్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: రాష్ట్రంలో నియంత్రుత్వ పాలన కొనసాగుతుందని బీజేవైఎం మండల అధ్యక్షుడు ముర్కుటే అనిల్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మచ్చ అజయ్, రాము, భారత్, అశోక్, ప్రణీత్, కార్తీక్ పాల్గొన్నారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో ప్యాకేజీ, లీకేజీల ప్రభుత్వం నడుస్తుందని నాయకులు మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర అధ్యక్షుడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, విలాస్, నర్సారెడ్డి, ప్రకాష్, పోచ్చారెడ్డి, అశోక్, స్వామి, భూమన్న, రాకేశ్, దేవారెడ్డి, అశోక్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.



బోథ్: పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు

నేరడిగొండ: బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ.. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మ, బస్టాండ్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరుద్యోగులు, ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తుంటే పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు చొక్కపల్లి రాములు, గంధం నవీన్, తీగల నవీన్, తొడసం శంకర్, వెంకటేశ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు సోనయ్య హీరాసింగ్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

గుడిహత్నూర్: బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బీజేవైఎం నాయకులు బుధవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, నాయకులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని సుధాకర్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, కేవల్‌సింగ్, పెరుగు సంతోశ్, చట్ల వినిల్, జ్ఞానేశ్వర్, ఆడే సంతోశ్ పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద రోడ్డుపై బీజేపీ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. మండలాధ్యక్షుడు తొడసం బండు, జిల్లా నాయకుడు రాథోడ్ భిక్షపతి మాట్లాడుతూ.. కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో దేవిదాస్ జాదవ్, హన్మంతు, ధర్మరక్షక్ శ్రీకాంత్, రాంనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇచ్చోడ: నినాదాలు చేస్తున్న నాయకులు



నేరడిగొండ: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బీజేపీ నాయకుల రాస్తారోకో

జైనథ్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. మండల అధ్యక్షుడు కట్కం రాందాస్ అధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. పోలీలు వారిని బలవంతంగా అరెస్ట్ చే సి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రతన్ రెడ్డి, క రుణాకర్ రెడ్డి, బింగి వెంకన్న, పోశాలు, రమేశ్, సంతోశ్, సురేష్, విశాల్ రెడ్డి పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. చెరువులో నిండిన పూడిక



బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ చెరువు పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలతో నిండిపోయింది. చెరువు పరిధిలో నాలుగు వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కానీ పూడికతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో యాసంగిలో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. అధికారులు స్పందించి పూడికతీత పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: శ్రీనివాస్, ఏపీవో ఈజీఎస్, ఫోన్: 83094 54327

ఒకరి మిస్సింగ్

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని టుటౌన్ పరిధిలో ఒకరి మిస్సింగ్ చోటు చేసుకుంది. టుటౌన్ ఎస్సై విష్ణు ప్రకాశ్ కథనం ప్రకారం.. పట్టణంలోని వడ్డేర కాలనీకి చెందిన షేక్ సైబ్ పాన్‌షాప్ నడిపిస్తూ.. జీవనం సాగిస్తున్నాడు. అదే కాలనీకి చెందిన ఓ మహిళ ఆమె ఇద్దరు కుమారులతో పాటు తన కుమారుడిని బుధవారం తీసుకెళ్లిందని సైబ్ తండ్రి సర్దార్ టుటౌన్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశాడు. తన కుమారుడి వద్ద సెల్‌ఫోన్ లేదని, ఆమె ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

'ప్రభుత్వంపై బురద చల్లే యత్నం'

ఖానాపూర్: పదోతరగతి పరీక్ష ప్రశ్నపత్రాలను లీక్ చేయించి రాష్ట్రప్రభుత్వంపై బురద చల్లేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యత్నిస్తున్నాడని ఎమ్మెల్యే రేఖానాయక్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షలతోపాటు పదోతరగతి ప్రశ్నపత్రాల లీకేజీల్లో బీజేపీ నాయకుల పాత్ర ఉందని.. విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పుప్పాల శంకర్, లచ్చన్న, రాజగంగన్న, గజేందర్, శ్రావణ్, శ్యాం, రంజిత్ ఉన్నారు.

ఆలయాలు ముస్తాబు



పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలను హనుమాన్ జయంతి సందర్భంగా ముస్తాబు చేశారు. మండలంలోని తాంసి, పొన్నారి, హస్నాపూర్, వడ్డాడి, బండల్‌నాగాపూర్, గిరిగాం, అంబుగాంతో పాటు నిపాని, పిప్పల్‌కోటి, కరంజి, ధనోరా, వడూర్ గ్రామాల్లో ఆలయాలకు రంగులు వేసి విద్యుత్ దీపాలు అలంకరించారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్రను గురువారం నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందు వాహిని నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పెద్ద హనుమాన్ ఆలయం నుంచి ఈయాత్ర ప్రారంభం అవుతుందన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

ఆదిలాబాద్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని చించర్‌వాడ కాలనీలో విజయ హనుమాన్ ఆలయంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి పాల్గొన్నారు.

బస్ కోసం పడిగాపులు



నేరడిగొండ: మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బుధవారం ఎండలోనే ప్రయాణికులు వాహనాల కోసం పడిగాపులు కాశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.